ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంగ్రహము

ఐ.పి.యస్ – శ్రీ వినయ్ రంజన్ రే, ఐ.పి.ఎస్. (ఆర్ఆర్: 1986), జైళ్ళు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ – వైద్య కారణాలపై పూర్తి జీతముగా మదింపు చేయబడిన అర్ధ జీతపు సెలవు - మంజూరు చేయడమైనది.

సాధారణ పరిపాలన (ఎస్.సి –సి) శాఖ

జి.ఓ.ఆర్.టి సంఖ్య.774 తేది:02.04.2019

క్రింది వాటిని చదవండి:

1. జి.ఓ.ఆర్.టి.నం.175, సాధారణ పరిపాలన శాఖ, తేది.25.01.2019
2. జి.ఓ.ఆర్.టి.నం.365, సాధారణ పరిపాలన శాఖ, తేది.19.02.2019
3. జి.ఓ.ఆర్.టి.నం.468, సాధారణ పరిపాలన శాఖ, తేది.05.03.2019
4. శ్రీ వినయ్ రంజన్ రే, ఐ.పి.ఎస్., జైళ్ళు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారి లేఖ సంఖ్య డిజిపి/ఎం.ఎల్/2019, తేది: 28.02.2019

>><<

ఉత్తర్వు:

పై సూచిక 4 లో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, సూచికలు 1, 2 & 3 లోని ఉత్తర్వులకు కొనసాగింపుగా అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955 ప్రకారము, శ్రీ వినయ్ రంజన్ రే, ఐ.పి.ఎస్. (ఆర్ఆర్: 1986), జైళ్ళు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారికి వైద్య కారణాలపై మరొక (14) రోజుల పూర్తి జీతముగా మదింపు చేయబడిన అర్ధ జీతపు సెలవును తేదిలు 27.02.2019 నుండి 13.03.2019 మంజూరు చేయడమైనది .

2. పైన పేర్కొన్న సెలవు కాలముకు అదనపు బాధ్యతల ఏర్పాతులను కొనసాగించవలసిందిగా, ముఖ్య కార్యదర్శి, హోమ్ శాఖ వారిని కోరడమైనది.

3. సెలవు తదనంతరం శ్రీ వినయ్ రంజన్ రే, ఐ.పి.ఎస్.(ఆర్ఆర్: 1986), జైళ్ళు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్ గా నియమించడం అయినది.

4. చెలింపులు మరియు పద్దుల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారు, సదరు ఐ.పి.ఎస్. అధికారి సర్వీసు రిజిస్టర్ లో, పై ఆర్జిత సెలవును నమోదు చేయవలసిందిగా కోరడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉత్తర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీ చేయడమైనది)

అనిల్ చంద్ర పునేఠ

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ఈ క్రింది వారికి

శ్రీ వినయ్ రంజన్ రే, ఐ.పి.ఎస్.(ఆర్ఆర్: 1986), జైళ్ళు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్, ఆంధ్రప్రదేశ్

(హోం శాఖ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం ద్వారా)

హోం శాఖ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం

పోలీస్ డైరెక్టర్ జనరల్ (పోలీస్ దళాధిపతి), ఆంధ్రప్రదేశ్, మంగళగిరి

చెలింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్రప్రదేశ్, విజయవాడ

ప్రతి క్రింది వారికి:

ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏ &ఇ), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

// ఉత్తర్వులమేరకు జారిచేయడమైనది //

విభాగాధికారి (ఎస్.సి)